https://teluguislam.net



# అధ్యాయం–12

245–263

## 12–అల్లాహ్ ప్రియతముల పరలోక ప్రయాణం

- అల్లాహ్‌ను ప్రేమించే దాసులకు మంచి చావు .
- అల్లాహ్ సన్నిధిలో ప్రియమ్మైన ఆత్మలకు లభించే గౌరవం.
- సమాధిలో ప్రశ్నోత్తరాల తరువాత స్వర్గ సుఖాలు.
- పరలోకంలో అల్లాహ్ తన ప్రియమ్మైన దాసుల పాపాలను క్షమిస్తాడు.
- పరలోకంలో విశ్వాసులకు జ్యోతి ప్రసాదించబడుతుంది.
- విచారణ లేకుండానే కొందరు స్వర్గంలోనికి ప్రవేశిస్తారు.
- అందరికంటే ముందు స్వర్గానికి ప్రవేశించే ప్రియమ్మైన దాసులు.
- అందరికంటే చివరిన స్వర్గంలోనికి పోయే దాసులు.

https://teluguislam.net



# 11–అల్లాహ్ ప్రియతముల పరలోక ప్రయాణం

## అల్లాహ్‌ను ప్రేమించే దాసులకు మంచి చావు:

అల్లాహ్ ఇష్టానుసారం ఈ లోకంలో జీవితాలను గడిపిన విశ్వాసులు మరియు పుణ్యాత్ములు సుఖసంతోషాలతో మృత్యువు పొందుతారు. వారు మరణ సమయంలో భయానికి దుఃఖానికి గురికావడం అనేది జరగదు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

‘‘అల్లాహ్‌యే మా ప్రభువు అని పలికి ఆ మాట మీదనే స్థిరంగా నిలబడే వారిపై నిశ్చయంగా అల్లాహ్ దూతలు అవతరిస్తారు. వారు వారితో ఇలా అంటారు: ‘భయపడకండీ, బాధపడకండీ! మీకు వాగ్దానం చేయబడిన స్వర్గం అనే శుభవార్తను విని ఆనందించండి. మేము ఈ ప్రాపంచిక జీవితంలో కూడ మీకు సహచరులుగా ఉంటాము. పరలోకంలో కూడా ఉంటాము. అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది. మీరు ఆశించే ప్రతి వస్తువూ మీదవుతుంది. ఇవీ మీకు లభించే ఆతిథ్యపు ఏర్పాట్లు. క్షమాశీలుడు, కరుణామయుడయిన అల్లాహ్ వైపు నుండి.’’ [1]

హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ‘‘వీరమరణం పొందేవారు తనను హతమార్చే సమయంలో చీమ కుట్టినంత బాధ మాత్రమే అనుభవిస్తాడు.’’ [2]

---

[1] (41,హామీమ్ అస్సజ్దా: 30–32).

[2] (తిర్మిజీ, నసాయి, హదీస్ హసన్).

https://teluguislam.net



హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

**విశ్వాసుడైన దాసునికి:** ప్రపంచం నుండి అతని (జీవితం) తెగిపోయి పరలోకానికి పోయేటప్పుడు అతని వద్దకు ఆకాశము నుండి అల్లాహ్ దూతలు దిగివస్తారు.

మరియు వారి ముఖాలు తెల్లగా సూర్యకాంతిలా మెరుస్తూ ఉంటాయి. వారి వద్ద కఫన్ (మృతదేహానికి ధరింపజేసే) దుస్తులు మరియు సుగంధాలు ఉంటాయి.

అతను చూడగలిగినంత దూరము వరకు అతని ముందు (అల్లాహ్ దూతలు) కూర్చుంటారు.

తరువాత మలకుల్ మౌత్ (ప్రాణంతీసే దూత) వచ్చి అతని తల దగ్గర కూర్చుంటాడు.

**అప్పుడు అతనితో:** ‘ఓ పరిశుద్ధమైన మనసా! (ఓ తృప్తి పొందిన మనసా) అల్లాహ్ నుండి క్షమాపణ పొందుటకై అతని ప్రేమ పొందుటకై పదా’...అని అంటారు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలిపారు: ‘అప్పుడు మనిషి ప్రాణము కూజా (సురాయి) మూతి నుండి నీరు ఎంత తేలికగా బయటకు వస్తుందో! అంత తేలికగా అతని ప్రాణము తీసుకోబడును.’

**మరొక ఉల్లేఖనం ప్రకారము:** ‘అతని ప్రాణము తీసేవరకు భూమ్యాకాశాల మధ్యలో ఉన్న అల్లాహ్ దూతలు, మరియు ఆకాశంలో ఉన్న అల్లాహ్

https://teluguislam.net



దూతలందరూ అతని కొరకు ప్రార్థనలు చేస్తారు. అతని కొరకై ఆకాశము యొక్క ద్వారాలు తెరవబడుతాయి. ఆకాశాలలో ప్రతి దూత మా ద్వారము గుండా ఆ ప్రాణము ఎక్కి రావాలనీ అల్లాహ్‌ను వేడుకుంటారు...'[1]

## అల్లాహ్ సన్నిధిలో ప్రియమైన ఆత్మలకు లభించే గౌరవం:

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

"పుణ్యాత్ముని ప్రాణము తీసేవరకు భూమ్యాకాశాల మధ్యలో ఉన్న అల్లాహ్ దూతలు మరియు ఆకాశంలో ఉన్న అల్లాహ్ దూతలందరూ అతని కొరకు ప్రార్థనలు చేస్తారు. అతని కొరకై ఆకాశాల ద్వారాలన్నీ తెరుస్తారు."

ఆకాశాలలో ఉన్న ప్రతి దూత తమ ద్వారము గుండా ఆ శుభాత్మ రావాలనీ అల్లాహ్‌ను ప్రార్థనలు చేస్తారు.

**అల్లాహ్ దూతలు**: ఆ ఆత్మను తమ చేతిలో తీసుకున్న తరువాత రెప్పపాటుకైె కూడా ఆలస్యం చెయ్యకుండా దాన్ని సుగంధ వస్త్రంలో చుట్టుకొని తీసుకెళ్ళతారు.

'ప్రపంచ సుగంధాలన్నిటిలోకి ఆ సుగంధ పరిమళం ఎంతో మధుర మైనదిగా ఉంటుంది.'

తరువాత ఆ ఆత్మను తీసుకొని (ఆకాశాల)పైకి పోతారు.

అప్పుడు ఆ దారిలో కలిసే ప్రతి అల్లాహ్ దూత: **'ఈ శుభకరమైన ఆత్మ ఎవరిదనీ'** ప్రశ్నిస్తారు?

---

[1] (అబూదావూద్, హాకిమ్, అహ్కాముల్ జనాయిజ్ లిల్ అల్‌బాని: 105).

https://teluguislam.net



వారు: **'ఇతను ఫలానా వ్యక్తి అని, అతని ప్రపంచపేర్లన్నిటిలో కంటే అతి మంచి పేరును పేర్కొంటారు.'** అలా ప్రపంచపు (మొదటి) ఆకాశమునకు చేరుకుంటారు.

అక్కడున్నవారితో: 'ఆకాశపు ద్వారాలు తెరవమంటారు.'

వారు (అల్లాహ్ దూతలు) ఆ శుభాత్మను స్వాగతిస్తూ (ఆకాశ ద్వారాలను) తెరుస్తారు.

'అలా శుభాత్మను ఏడు ఆకాశాలకు తీసుకువెళ్ళి చివరకు అల్లాహ్ సన్నిధిలో ప్రవేశపెడతారు.

**అప్పుడు అల్లాహ్:** 'అతని పేరు ఇల్లియీన్ (సత్కర్మల చిట్టా)లో వ్రాయండి' అని అంటాడు.

**''ఇల్లియీన్ అంటే ఏమిటో నీకు తెలుసా? అది ఒక లిఖిత గ్రంథం. దాన్ని సన్నిహితులైన అల్లాహ్ దూతలు కాపాడుతున్నారు.''**

తరువాత వారు: 'ఇల్లియీన్‌లో అతని పేరు రాస్తారు.'

ఆ ఆత్మను తిరిగి భూలోకానికి పంపండనీ (అల్లాహ్) ఆదేశిస్తాడు. ఎందుకంటే? అల్లాహ్ సూక్తి ఇలా ఉంది: **''నేనతడ్ని అక్కడి (భూమి) నుండే పుట్టించాను తిరిగి అక్కడికే పంపుతాను. మరోసారి అక్కడి నుండే బ్రతికించి (ప్రళయం రోజు) వెలికితీస్తాను.''**

ఆ విధంగా అతని ఆత్మను భూలోకానికి(సమాధిలోకి) చేర్చుతారు, తరువాత ఆ ఆత్మను అతని శరీరంలోకి ప్రవేశపెడుతారు.

మృతునికి ఖననం చేసి తిరిగి వెళ్ళిపోయేవారి (బంధువుల) **'పాదరక్షల సవ్వడి'** అతను వింటాడు...[1]

[1] (అహ్మద్:17872, అహ్‌కాముల్ జనాయిజ్, లిల్ అల్బానీ:67).

https://teluguislam.net



## సమాధిలో ప్రశ్నోత్తరాల తరువాత స్వర్గ సుఖాలు:

హ్రజత్ బరా బిన్ ఆజిబ్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: 'నిశ్చయంగా ప్రజలు సమాధిలో ఖననం చేసిన తరువాత పరీక్షించబడుతారు.'

విశ్వాసిని సమాధిలో ఖననంచేసి ప్రజలు తిరిగి వెళ్ళగానే అతని వద్దకు ఇద్దరు కఠినమ్మైన ధైవదూతలు వస్తారు. వారిలో ఒకరిపేరు **మున్కర్** మరొకరి పేరు **నకీర్**.....

వారిద్దరు విశ్వాసిని ఇలా ప్రశ్నిస్తారు: 'నీ ప్రభువు ఎవరు? నీ ధర్మం ఏది? నీ ప్రవక్త ఎవరు?'

అప్పుడు ఒక విశ్వాసి: 'ఇదే ఆఖరి పరీక్షగా ఎదుర్కొంటాడు.'

అందుకనే అల్లాహ్ ఇలా తెలియజేశాడు: **''అల్లాహ్ విశ్వాసులను ఒక బలమ్మైన వాక్కు ఆధారంగా ఇహలోకంలోను, పరలోకంలోను స్థిరమ్మైన నిలకడను ప్రసాదిస్తాడు.''** [1]

అప్పుడు అతను: **'నా ప్రభువు అల్లాహ్, నా ధర్మం ఇస్లాం, నా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)'** అని జవాబిస్తాడు.

తరువాత ఆకాశం నుండి ఇలా ఒక శబ్దం వస్తుంది: 'నా దాసుడు నిజాన్ని చెప్పాడు. అతనికై స్వర్గ పడకను సిద్ధం చేయండి. అతనికి స్వర్గ దుస్తులు తొడగించండి. అతని కొరకు స్వర్గం వైపున్న తలుపును తెరవండి.....' [2]

---

[1] (14,ఇబ్రాహీమ్: 27).

[2] (అబూదావూద్, హాకిమ్, కితాబుల్ జనాయిజ్ లిల్ అల్బాని: 200–201).

https://teluguislam.net



**మరొక ఉల్లేఖనం ప్రకారం:**

విశ్వాసి సమాధి చేయబడిన తరువాత అతని పుణ్యాలు సమాధిలో:

**అతని ముందు:** 'అందమైన ఆకారంలో అందమైన దుస్తులు ధరించి, మంచి సువాసనతో (ఒక వ్యక్తిలా మారి) వస్తాడు.'

**అతను ఇలా అంటాడు:** 'నేను నీకు సంతోషించే శుభవార్తను ఇస్తున్నాను. అల్లాహ్ నీతో ఇష్టపడుతున్నాడనే శుభవార్తను తెలుపుతున్నాను.

మరియు నీ కోసం స్వర్గం దాని అనుగ్రహాల నివాసం ఉంది. ఈ రోజు గురించే నీకు వాగ్దానం చేయబడినది.'

**తరువాత (మృత్యువు) అతనితో:** 'అల్లాహ్ నీకు కూడా  శుభాల సువార్తను ప్రసాదించుగాక!  నీవు ఎవరు? నీ ముఖము చాలా మంచి ముఖము. నీవు మంచినే తెస్తావు' అని అంటాడు.

**అప్పుడు ఆ వ్యక్తి:** 'నేను నీ పుణ్యకార్యాలు' అని సమాధానమిస్తాడు.

ఆ వ్యకి: 'అల్లాహ్ సాక్షిగా! నేను నిన్ను గుర్తు పట్టలేదు.'

ఎందుకంటే? 'నేను అల్లాహ్ విధేయత పాటించడం అంటే  (ఆలస్యం చెయ్యకుండ) చాలా తొందరపడేవాణ్ణి. అల్లాహ్ అవిధేయతకు చాలా దూరంగా ఉంటుండేవాణ్ణి. అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక'

తరువాత (ఆ సమాధిలో) అతనికై స్వర్గం తలుపును తెరుస్తారు. అలాగే నరకం తలుపునూ తెరుస్తారు.

**తరువాత ఇలా అంటారు:** 'నీవు అల్లాహ్ అవిధేయతకు పాల్పడిఉంటే, ఇక్కడే నీ నివాసం ఉండేది.

https://teluguislam.net



**కాని దానికి బదులు:** 'అల్లాహ్ నీకు స్వర్గాన్ని ప్రసాదించాడు.'

ఎప్పుడైతే అతను స్వర్గంలో ఉన్న అనుగ్రహాలను చూసుకుంటాడో! అప్పుడు **అతను:** 'ఓ అల్లాహ్ ప్రళయాన్ని తొందరగా నెరవేర్చు నేను నా కుటుంబీకుల వద్దకు నా అనుగ్రహాల వద్దకు చేరుకోవాలి' అని అంటాడు. తరువాత అతనికి **''నీవు ఇక్కడే ఉండు''** అని చెప్పబడుతుంది...[1]

## పరలోకంలో అల్లాహ్ తన ప్రియమైన దాసుల పాపాలను క్షమిస్తాడు:

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్తుండగా నేను ఇలా విన్నాను: ''అల్లాహ్ విశ్వాసిని తన దగ్గరకు చేర్చుకుంటాడు. అతనిని (ఎవరూ చూడకుండా తన దగ్గర) దాచుకుంటాడు. తరువాత:

**అల్లాహ్ అతనితో:** 'నీవు ఈ ఈ పాపాలు చేసావు కదా! నీకు తెలుసా? నీవు ఈ పాపాలు చేసావు కదా! నీకు తెలుసా?' అని అడుగుతాడు.

అతను: 'అవును ప్రభూ!' ఆ పాపాలు నేను చేసినవే' అని అంగీకరిస్తాడు. ఇంకా తనకు చావు తప్పదేమోననీ లోలోనే అనుకుంటూ ఉంటాడు. **అంతలో అల్లాహ్:** 'ఆ పాపాలన్నిటినీ భూలోకంలో (ఇతరులకు తెలియకుండా) నేను దాచాను. ఈ రోజు వాటినన్నిటిని క్షమించాననీ' అంటాడు. తరువాత అతనికి పుణ్యాల పుస్తకాన్ని ప్రసాదిస్తాడు.'

---

[1] (అబూదావూద్, అహ్మద్, కితాబుల్ జనాయిజ్ లిల్ అల్బాని, పేజి నెంబరు:201–202).

https://teluguislam.net



అదే గనుక అవిశ్వాసులు మరియు వంచకులు అయితే అల్లాహ్ వారి గురించి ఇలా అంటాడు: 'తమ ప్రభువుకు అపద్దాన్ని అంటగట్టిన దుర్మార్గుల మీద అల్లాహ్ శాపం విరుచుకుపడుతుంది.'[1]

మరియు అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ''ఇటువంటి వారి నుండి మేము వారు చేసిన మంచి కర్మలను స్వీకరిస్తాము. వారు చేసిన చెడుకర్మలను మన్నిస్తాము. వారికి చేస్తూ వచ్చిన సత్యవాగ్దానం ప్రకారం స్వర్గవాసులలో చేరిపోతారు.'' [2]

హ్రజత్ అబూ జర్రీన్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): 'నిశ్చయంగా స్వర్గంలో చిట్టచివరిగా పోయే వ్యక్తి గురించి నాకు తెలుసు. అలాగే నరకం నుండి అందరికంటే చివరిగా బయటకు తీయబడే వ్యక్తి గురించి కూడా నాకు తెలుసు' అని అన్నారు.

**ప్రళయ దినాన:** 'ఒక వ్యక్తిని తీసుకొనిరావటం జరుగుతుంది. అప్పుడు అతను చేసిన చిన్నచిన్న పాపాలన్నీ చూపించమని ఆదేశింపబడును.'

**తరువాత అతనితో:** 'నీవు ఆ రోజు ఇవి అవీ (పాపాలు) చేసావు కదా! ఆ రోజు నీవు ఇవి అవీ (పాపాలు) చేసావు కదా!' అని అతని ముందు బహిర్గతం చేయబడును.

**దానికతను:** 'అవునంటాడు' వాటిని తిరస్కరించలేడు. ఎందుకంటే? 'అతను చేసిన ఘోర పాపాలు ఎక్కడ బహిర్గతం చేస్తారోననీ లోలోపల భయపడుతూ' ఉంటాడు.

---

[1] (11,సూరతుల్ హూద్: 18) (బుఖారీ, ముస్లిం).
[2] (46,సూరతుల్ అహ్ఖాఫ్:16).

https://teluguislam.net



**అంతలో అతనికి :** '(చూపించబడిన) ప్రతి పాపానికి బదులుగా ఒక్కొక్క పుణ్యం లభిస్తుంది వెళ్ళు' అని చెప్పబడును.

**అప్పుడతను, దాన్ని చూసి** (అల్లాహ్ క్షమించి అతనికి పుణ్య వరాలను ప్రసాదించిన సంగతిని గమనించి): 'ఓ ప్రభూ! నేనింకా కొన్ని (ఘోర పాపాలు) కూడా చేసాను. ఇక్కడ నాకు అవి చూపించబడ లేదే?' అని అంటాడు.

తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు: **'తమ నోటిలోని దవడలు కనిపించినట్లు ఫక్కున నవ్వారనీ'** హదీసు ఉల్లేఖించిన వారు తెలిపారు. [1]

## పరలోకంలో విశ్వాసులకు జ్యోతి ప్రసాదించబడుతుంది:

అల్లాహ్‌ను విశ్వసించే దాసులకు పరలోకంలో జ్యోతి లభిస్తుంది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు: ''ఆ రోజు అల్లాహ్ తన ప్రవక్తనూ ఆయనతో పాటు విశ్వసించిన వారిని ఎలాంటి అవమానాలకు గురిచేయడు. వారి జ్యోతి వారి ముందు మరియు వారి కుడివైపు పరుగెత్తుతూ ఉంటుంది. అప్పుడు వారు: 'ఓ అల్లాహ్ మా జ్యోతిని మా కోసం పరిపూర్ణం చెయ్యి, మమ్మల్ని క్షమించు' నిస్సందేహంగా నీవు ప్రతి దానిపై అధికారం కలిగి ఉన్నావు'' అని ప్రార్థిస్తారు. [2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

---

[1] (ముస్లిం:277).

[2] (66,సూరతుత్ తహ్రీమ్: 8).

https://teluguislam.net



‘‘.... ప్రళయ దినాన మానవులందరూ సమావేశమవుతారు. అప్పుడు వారిలో కొంత మందికి: **‘కొండంత జ్యోతి’** ప్రసాదించబడుతుంది. కొందరికి: **‘దానికంటే కొంత తక్కువ జ్యోతి’** ప్రసాదించబడుతుంది. ఇంకా కొందరికి: **‘కుడివైపున ఖర్జూరం వృక్షముకు (సమానమైన) జ్యోతి’** ప్రసాదించబడుతుంది.

మరియు కొందరికి: **‘అతని కుడివైపున దానికంటే కొంత తక్కువ జ్యోతి’** ప్రసాదించబడుతుంది.

చివరికి ఒక వ్యక్తి: **‘తన కాలి బొటన వ్రేలులో జ్యోతి’** పొందుతాడు. అది ఒకసారి ప్రకాశిస్తే మరొకసారి ప్రకాశించదు.

అతను: **‘ఆ జ్యోతి ప్రకాశించినప్పుడెల్లా తన కాలు ముందుకు పెట్టి’** నడుస్తాడు. **‘అది ఆరిపోయినప్పుడెల్లా’** నిలబడిపోతాడు.

ఆ తరువాత (ప్రజలు) **‘సిరాత్’** పై నడుస్తారు. సిరాత్ (అనే దారి) ఖడ్గపు పదునులా (అతి కూసుగా, సన్నగా, దానిపైనుండి) జారిపడిపోయే దారి ఉంటుంది.

అప్పుడు వారితో: **‘మీకు ప్రసాదించిన జ్యోతి ప్రకాశం మేరకు (ముందుకు) పోండి’** అని అంటారు.

తరువాత వారిలో కొంత మంది: (ఆకాశం నుండి) నక్షత్రం తెగి పడేటట్టొ (వేగంగా స్వర్గంలోకి) ప్రవేశిస్తారు. మరియు కొంత మంది గాలిలా, కొంత మంది రెప్పపాటులోనే (స్వర్గానికి) చేరుకుంటారు. ఇంకా కొంత మంది అతి వేగంగా పోతారు. అంటే వారి కర్మల ప్రకారం వారికి ప్రవేశవేగం లభిస్తుంది. చివరికి కొంత మంది కాలి బొటన వ్రేలు (మాత్రం) ప్రకాశిస్తుంటుంది. అతని ఒక చెయ్యి క్రిందికి పడిపోయి, మరొక చెయ్యిని

https://teluguislam.net



ప్రేలాడుకుంటూ, ఒక కాలు క్రిందికి పడిపోయి, మరొక కాలిని ప్రేలాడుకుంటూ (పడుతూ లేస్తూ, కుంటుకుంటూ) అగ్ని సెగల మధ్య నుండి (ఏదో అలా కష్టాలు పడి స్వర్గానికి) చేరుకుంటాడు. ఇలా (కొందరు) నరకాగ్ని నుండి రక్షించబడుతారు.

**తరువాత వారు ఇలా అంటారు:** 'నిన్ను (నరకాగ్నిని) చూసిన తరువాత నీ (నరకం) నుండి రక్షించిన అల్లాహ్‌కే సర్వ స్తోత్రాలు. మాకు ప్రసాదించ బడినవి (అనుగ్రహాలు) ఎవరికీ ప్రసాదించబడ లేదు' అని అంటారు... [1]

## విచారణ లేకుండానే కొందరు స్వర్గంలోనికి ప్రవేశిస్తారు:

స్వర్గానికి పోయే మొట్టమొదటి వర్గం పూర్ణచంద్రునిలా ప్రకాశిస్తూ ఉంటారు. వారు అల్లాహ్ పట్ల పూర్తి విశ్వాసంతో భయభీతితో ఉన్నవారు. మంచి పనులు చేస్తూ వాటిపై స్థిరంగా నిలబడిన మహా పుణ్యాత్ములు. వారందరూ అందరికంటే ముందు ఒక్కసారిగా స్వర్గంలోనికి ప్రవేశిస్తారు.

హజ్రత్ అబూ ఉమామ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్తుండగా నేను ఇలా విన్నాను:

''నా ప్రభువు! ప్రతి వెయ్యి మంది (ప్రజల)తో డెబ్బైవేల మందినీ, అలాగే నా ప్రభువు పిడికిలి (ముష్టి)తో మూడు పిడికిళ్ళ ప్రజలను ఎలాంటి విచారణకు మరియు శిక్షకు గురి చెయ్యకుండా స్వర్గాన్ని ప్రసాదిస్తాననీ నాకు వాగ్దానం చేశాడు.'' [2]

[1] (బైహఖీ, హాకిమ్, సహీహ్ తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 3591).

[2] (సహీహ్ తిర్మిజీ:2437, సహీహ్ ఇబ్నుమాజ:4286, సహీహ్ అల్ జామీ: 7111).

https://teluguislam.net



హ్రజత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

'స్వర్గంలో ప్రవేశించే మొట్ట మొదటి సమూహంవారి ముఖాలు పున్నమి రాత్రి చంద్రునిలా (ప్రకాశిస్తూ) ఉంటాయి.'

ఆ తరువాత స్వర్గంలో ప్రవేశించేవారు: **'ఆకాశంలో అందరికంటే ఎక్కువగా ప్రకాశించే నక్షత్రంలా ఉంటారు.'**

'స్వర్గవాసులు మలమూత్రాలు చేయరు. అక్కడ వారు ఉమ్మరు. ముక్కులు చీదరు. వారికై బంగారు దువ్వెనలు ఉంటాయి. వారి చెమటలు కస్తూరి సుగంధాలు. ఇంకా ఊద్ (సుగంధాలు) నింపబడిన గిన్నెలు ఉంటాయి. (వాటిలో ఘుమఘుమా సువాసనలు పరిమళిస్తుంటాయి).'

'వారి భార్యలు నల్లటి పెద్ద కళ్ళుగల స్త్రీలు(హూరుల్ ఐన్) ఉంటారు. అందరూ ఒకే మనిషిలా పితామహుడైన హ్రజత్ ఆదం రూపంలో ఉంటారు. ఎత్తులో కూడా అరవై మూరలు పొడువు ఉంటారు.'[1]

## అందరికంటే ముందు స్వర్గానికి ప్రవేశించే ప్రియమ్మైన దాసులు:

హ్రజత్ అనస్ బిన్ (రజియల్లాహు అన్హు) మాలిక్ కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: **'స్వర్గం తలుపును అందరికంటే ముందుగా నేనే(తెరవమనీ) తట్టుతాను'** అని అన్నారు.[2]

---

[1] (బుఖారీ:3080, ముస్లిం:5063).

[2] (ముస్లిం:290).

https://teluguislam.net



హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు: ప్రళయ దినాన నేను స్వర్గం తలుపు దగ్గరకు వస్తాను. తలుపు తెరవమంటాను.

అక్కడ ఉండే నిర్వాహకుడు: 'నీవు ఎవరనీ?' నన్ను ప్రశ్నిస్తాడు.

నేను: 'ముహమ్మద్' అని అంటాను.

తరువాత అతను: **'మీ కంటే ముందు (స్వర్గం తలుపును) ఎవరికీ తెరవకూడదనీ నాకు ఆజ్ఞాపించబడింది'** అని అంటాడు.[1]

హజ్రత్ బురైదా (రజియల్లాహు అన్హు) కథనం ప్రకారం: ఒక రోజు ఉదయం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) హజ్రత్ బిలాల్ (రజియల్లాహు అన్హు) గారిని పిలిచి;

**యా బిలాల్!** ''దేని కారణంగా మీరు స్వర్గంలో నాకంటే ముందుగానే ప్రవేశించి ఉన్నారు? స్వర్గంలో ప్రవేశించిన ప్రతి సారి మీరు నడిచే చెప్పుల సవ్వడిని నేను విన్నాను, ఈ రోజు రాత్రి కూడా నేను స్వర్గంలో ప్రవేచించగా మీరు నడిచే శబ్దం ముందుగానే అక్కడ వస్తున్నది'' అని విచారణ చేసారు. తరువాత నేను (ముహమ్మద్ (స)) బంగారంతో నిర్మించబడిన ఒక అరుగు మరియు ఎత్తుగా ఉన్న ఒక కోట గుండా పోయాను, ఇది ఎవరి కోసం? అని అడిగాను.

ఇది ఒక 'అరబీ కొరకు' అని అన్నారు.

నేను కూడా 'ఒక అరబీ మనిషినే' అని అన్నాను.

ఇది 'ఖురైష్ వంశానికి చెందిన ఒక మనిషి కొరకు' అని అన్నారు.

నేను కూడా 'ఖురైష్ కు చెందినవాడినే' అని అన్నాను.

---

[1] (ముస్లిం:292).

ఇది 'ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సముదాయానికి చెందిన ఒక వ్యక్తి కొరకు' అని అన్నారు.

నేనే 'ముహమ్మద్‌ను, ఈ కోట ఎవరిది?

ఈ కోట 'ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజియల్లాహు అన్హు) గారి కొరకు' అని అనడం జరిగింది.

**తరువాత బిలాల్ (రజియల్లాహు అన్హు) గారు** (చెప్పుల సవ్వడి విషయంలో) ఇలా తెలియజేసారు: **''యా రసూలల్లాహ్!** నేను అజాన్ చెప్పినప్పుడెల్లా రెండు రాతులు చదువుకుంటాను. అలాగే వుజూ భగ్నమైన ప్రతిసారి నేను వుజూ చేసుకొని అల్లాహ్ కొరకై రెండు రకాతులు చేసుకోవడం నాపై అనివార్యం చేసుకున్నాను'' అని అన్నారు.

దానికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): **'దాని కొరకే'** అని అన్నారు. [1]

## అందరికంటే చివరిన స్వర్గంలోనికి పోయే దాసులు:

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): నరకం నుండి చిట్టచివరిన బయటకు వచ్చి స్వర్గానికి పోయేవాడు (ఎలాంటి మనిషి అనేది) నాకు బాగా తెలుసనీ ఇలా తెలిపారు:

'ఒక వ్యక్తి తన పిరుదుల ఆధారంగా భూమిని రాసుకుంటా నరకం నుండి బయటకు వస్తాడు.'

**అతన్ని అల్లాహ్:** 'నీవు స్వర్గానికి వెళ్ళు' అని అంటాడు.

---

[1] (సహీహ్ తిర్మిజీ: 3689).

https://teluguislam.net



**అతను:** 'స్వర్గం వద్దకు వస్తే అతనికి ఆ స్వర్గం నిండిపోయినట్లు అనిపిస్తుంది.'

**అప్పుడు అతను** అల్లాహ్ వద్దకు తిరిగి వచ్చి: 'ఓ నా ప్రభూ! ఆ స్వర్గం పూర్తిగా నిండిపోయింది' అని అంటాడు.

**మరలా అతన్ని అల్లాహ్**: 'నీవు స్వర్గానికి వెళ్ళు' అని అంటాడు.

**అతను:** 'స్వర్గం వద్దకు వస్తే అతనికి ఆ స్వర్గం నిండిపోయినట్లు అనిపిస్తుంది.'

**అప్పుడు అతను** అల్లాహ్ వద్దకు తిరిగి వచ్చి: 'ఓ నా ప్రభూ! ఆ స్వర్గం పూర్తిగా నిండిపోయింది' అని అంటాడు.

**మూడవసారి అతన్ని అల్లాహ్**: 'నీవు స్వర్గానికి వెళ్ళు' అని 'నిశ్చయంగా నీకు భూలోకమంతటి (పెద్దది గల స్వర్గం) మరియు దాని పదిరెట్లుగా లేక భూలోకం వంటి పదిరెట్లుగల స్వర్గాన్ని ప్రసాదించాననీ' అంటాడు.

**అతను** (ఆ మాటకు విశ్వాసం కలగక అల్లాహ్‌తో ఇలా అంటాడు): 'నీవు నాతో ఎగతాళి చేస్తున్నావా? లేక నన్ను నవ్వులపాలు చేస్తున్నావా? నీవు సర్వాధిపతివి కదా' అని అంటాడు.

తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: 'ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ దవడలు కనిపించేటట్లు నవ్వుతుండగా నేను చూసాను.'

తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం): **'ఇది (ఎంతో విశాలమైన) స్వర్గానికి చెందిన అతి స్వల్ప స్థానం'** అని అన్నారు. [1]

[1] (బుఖారీ:6086, ముస్లిం:272).

https://teluguislam.net



హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రవచించారు:

'స్వర్గానికి (అందరికంటే) చిట్ట చివరిగా ప్రవేశించువాడు నరకం నుండి (బయటకు) వస్తుండగా ఒక సారి నడవగలుగుతాడు. మరోసారి బొర్లా పడిపోతాడు. ఒకొక్కసారి అగ్ని కూడా కాల్చేస్తుంటుంది. చివరకు నరకం నుండి బయటకు వచ్చి వెనక్కు తిరిగి దానిని (నరకాన్ని) చూస్తాడు.'

తరువాత ఇలా అంటాడు: **'నీ (నరకం) నుండి నన్ను రక్షించినవాడు (అల్లాహ్)ఎంతో శుభకరుడైనవాడు. అల్లాహ్ నాకు ప్రసాదించినటువంటి (అనుగ్రహాన్ని) విషయాన్ని నాకంటే ముందు వారికి, నా తరువాత వారికి ప్రసాదించలేదు'** (అని అనుకుంటాడు). తరువాత: అతనికై ఒక వృక్షం వెలికి తీయబడును.

**అప్పుడు అతను (దాన్నిచూసి)**: 'ఓ అల్లాహ్ నన్ను దాని దగ్గరకు చేర్చు, దాని క్రింద నీడను పొందుతాను, అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాననీ' అంటాడు.

**తరువాత అల్లాహ్ అతన్ని:** 'ఓ ఆదం పుత్రుడా! నేను నీకు దాన్ని ప్రసాదించిన పిమ్మట మరలా ఏమియూ అడగవుకదా?' అని అంటాడు.

**తరువాత అతను:** 'లేదు ప్రభూ! ఇది తప్ప ఏమియు అడగననీ' అల్లాహ్‌తో వాగ్దానం చేస్తాడు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలిపారు: 'ప్రభువు అతని విన్నపాన్ని (తిరిగి) అంగీకరిస్తాడు. ఎందుకంటే అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి (అతను) ఓపిక పట్టలేడు'

https://teluguislam.net



**తరువాత అతన్ని:** 'దాని (వృక్షం) దగ్గరకు చేరనిస్తారు. ఆ తరువాత అతను నీడను పొందుతాడు. అక్కడ ఉండే నీళ్ళను కూడా త్రాగుతాడు.'

**ఆ తరువాత:** 'ముందు వృక్షంకంటే ఇంకా మేలైన వృక్షం వెలికి తీయబడును.'

**అప్పుడతను:** 'ఓ అల్లాహ్! నన్ను దాని దగ్గరకు చేర్చు దాని క్రింద నీడను పొందుతాను. అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాను. ఇది తప్ప నేను నీతో మరేమీ అడగననీ' అంటాడు.

**తరువాత అల్లాహ్ అతన్ని:** 'ఓ ఆదం పుత్రుడా! నీవు నాకు వాగ్దానం చేసావు కదా! దాన్ని తప్ప ఏమి అడగననీ?' అంటాడు.

**ఆ పిమ్మట అల్లాహ్:** 'నేను నిన్ను దాని దగ్గరకు చేర్చిన పిమ్మట మరలా నీవు ఏమైన అడిగేటట్టుగా ఉన్నావే?'' అని అంటాడు.

**అతను:** 'ఇది తప్ప ఏమియు అడగననీ' అల్లాహ్‌తో వాగ్దానం చేస్తాడు.

(ప్రవక్త అన్నారు) ప్రభువు అతని విన్నపాన్ని అంగీకరిస్తాడు. ఎందుకంటే? 'అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి ఓపిక పట్టలేడు.'

**తరువాత అతనిని:** 'దాని (వృక్షం) దగ్గరకు చేరనిస్తారు. తరువాత అతను నీడను పొందుతాడు, అక్కడ ఉండే నీళ్ళను కూడా త్రాగుతాడు.'

**తరువాత:** 'స్వర్గం తలుపు దగ్గర ఒక వృక్షం వెలికి తీయబడును. అది ముందు రెండు వృక్షాలకంటే ఎంతో మేలైనదిగా ఉంటాది.'

**అప్పుడతను:** 'ఓ అల్లాహ్ నన్ను దాని దగ్గరకు చేర్చు దాని క్రింద నీడను పొందుతాను. అక్కడ ఉండే నీళ్ళను త్రాగుతాను. ఇది తప్ప నేను నీతో మరేదీ అడగనంటే అడగననీ' అంటాడు.

https://teluguislam.net



**తరువాత అల్లాహ్ అతన్ని:** ‘ఓ ఆదం పుత్రుడా! నీవు నాకు వాగ్దానం చేసావు కదా! దాన్ని తప్ప ఏమి అడగననీ?’ అంటాడు.

**అతను:** ‘అవును నా ప్రభూ! ఇది తప్ప నేను ఇంకేమీ అడగను’ (ప్రవక్త అన్నారు) ప్రభువు అతని విన్నపాన్ని (తిరిగి) అంగీకరిస్తాడు. ఎందుకంటే? ‘అతనికి చూపబడే (అనుగ్రహాలను) చూసి ఓపిక పట్టలేడు.’

**తరువాత అతనిని:** ‘దాని (వృక్షం) దగ్గరకు కూడా చేరనిస్తారు.’ అక్కడకు చేరుకున్న తరువాత అక్కడ (ఆ స్వర్గంలో) నుండి స్వర్గ నివాసుల శబ్దాలను వింటాడు.

**తరువాత అతను:** ‘ఓ ప్రభూ! దానిలోకి (స్వర్గంలోకి) నన్ను ప్రవేశింపజేయి’ అని అంటాడు.

**తరువాత అల్లాహ్:** ‘ఓ ఆదం పుత్రుడా! నీకేమిస్తే నీవు తృప్తి చెందుతావు!, నీకు (స్వర్గం) భూలోకమంతా, ఇంకా అటువంటిది మరొకటి ఇస్తే నీకిష్టమేనా? అని అడుగుతాడు.

**అతను:** ‘ఓ ప్రభూ! నీవు సర్వలోకాలకూ ప్రభువు నాతో ఎగతాళి చేస్తున్నావా? అని అంటాడు.

ఈ విషయాన్ని (హదీసును) చెప్పిన తరువాత ఇబ్ను మస్‌వూద్ (రజియల్లాహు అన్హు) నవ్వినారు. (అక్కడ ఉన్నవారితో) ‘నేను ఎందుకు నవ్వుతున్నాననీ’ మీరు నన్ను ప్రశ్నించరా? అని అడిగారు.

**అప్పుడు వారు:** ‘మీరు ఎందుకు నవ్వారనీ’ కొందరు ప్రశ్నించారు?

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం): ‘ఇలాగే అప్పుడు నవ్వినారనీ’ ఆయన సమాధానమిచ్చారు.

https://teluguislam.net



**తరువాత వారు (ప్రజలు):** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) 'ఎందుకు నవ్వారనీ?' ప్రశ్నించారు.

**ఆయన:** 'అల్లాహ్ నవ్వినందుకు' అని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అన్నారు.

ఎప్పుడైతే ఆ వ్యక్తి (ఆశ్చర్యంతో) ఇలా అన్నాడో: **'ఓ ప్రభూ! నీవు సర్వలోకాలకు ప్రభువు నాతో ఎగతాళి చేస్తున్నావా?!'**

**తరువాత అల్లాహ్:** 'నేను నీతో ఎగతాళి చేయడం లేదు. కాని నేను అనుకున్నదంతా చేసే శక్తివంతుడినీ' అంటాడు. [1]

---

[1] (ముస్లిం:274, అహ్మద్).